The First Telugu Bi-weekly in Andhra Desa: The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదారాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ „ „ ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn WEDNESDAY 29-3-33

[illegible] తరువాత [illegible] కోరినచో [illegible] వరిమితి లేదు

సంపుటము ౭ } శా.శ. ౧౮౫౫ శ్రీముఖనామ సం॥ చైత్ర శు॥ ౩ బుధవారము ౨౯-౩-౧౯౩౪ [illegible] { సంచిక [illegible]

జర్మనీ పరిస్థితులు

(డాక్టర్ లంకా సుందరంగారు)

జర్మనీయందలి నాజీ దిగ్విజయము హిట్లరు నాయకత్వమువహించుట ఆంగ్లను యుద్ధ[illegible] ఫ్రాంసు పోలండులందలి అలజడి ఐరోపాఖండము మరల యుద్ధమార్గము నవలంబించునా? పాశ్చాత్య నాగరికత, విజ్ఞానములు నాశనమగునా?

ఢిల్లీ, మార్చి ౧౮:—

జర్మనీదేశమునందు [illegible] జరిగిన ఎన్నికలలో నాజీపక్షము వారు దిగ్విజయ మొందిరి. నాజీపక్ష నాయకుడగు అడాల్ఫ్ హిట్లరుగారు మంత్రివర్గాధ్యక్షుడు (ఛాన్సెలర్) గా నియోగింపబడెను. శాసనసభయందు పూర్ణ[illegible]యగు సంఖ్య లేకపోవుటచే నాజీపక్షము వారు [illegible] పార్టీయొక్కయు [illegible] సహాయమును సంపాదింపవలసి వచ్చినది. అందుమూలమున జర్మనీదేశమునందలి ప్రభువుల వంశమునకు చెందిన [illegible] [illegible] నాజీమంత్రివర్గమునందు [illegible] స్వీకరింపగలిగెను. మంత్రివర్గము సంయుక్త ప్రమాణములమీద ఆధారపడి యుండుట [illegible] నాజీ [illegible] కార్యక్రమము [illegible] ఆశలేదు.

[illegible] గత రెండు వారములలోను నాజీలు జర్మనీదేశము నందు [illegible] జేయగలిగిరి [illegible] నాజీ కార్యక్రమము పరిపక్వమునకు వచ్చుటచేత [illegible] నాజీలయొక్క [illegible] లేకపోయెను. [illegible] దేశమునకు [illegible] కలుగగలదని రెండు వారములలో నాజీలు [illegible] చెప్పగల్గిరి. నాజీల యుద్ధప్రకటన [illegible] అన్నివిధముల జర్మనీదేశమును ప్రభుత్వము యొక్క [illegible] పాలించేవారి [illegible] నిరక్షన భావముతో [illegible] జీవిత [illegible] అక్రమ పద్ధతులచే [illegible] చేయగల్గిరి ముఖ్యముగా [illegible] వీరు పెట్టుచున్న బాధలను [illegible] నాగరికత ప్రపంచమును [illegible] విప్లవకారక

మగు కార్యక్రమముల [illegible] ప్రస్తుతము చెందాలిబడుచున్నది. ప్రజాశక్తులను [illegible] తమ ప్రభుత్వమును ఆమోదింపని జర్మనీయు[illegible] ఉపరాష్ట్రములను సహితము నాజీలు ఆక్రమము[illegible] మకొనగల్గిరి.

౧౮౭౧ లో [illegible] రాజకీయ సంఘాలవలన జర్మనీయందలి [illegible] వ్యక్తిత్వము సంపూర్ణముగా [illegible] యీ ఉపరాష్ట్రములు [illegible] కాపాడు[illegible]టకు, తమ [illegible] రాజ్యాంగమునందు మార్గములను [illegible] వారి [illegible] జర్మనీయందలి [illegible] వీలులేదు. ప్రస్తుతము [illegible] ఉపరాష్ట్రములు నాజీ ప్రభుత్వమును ఆమోదింపుట [illegible] రాజ్యాంగము యొక్క సంప్రదాయము [illegible] యీ ఉపరాష్ట్రములు తమయొక్క స్వేచ్ఛ [illegible] వీలుగలవు గాని, అధికారములతో [illegible] నాజీలుమాత్రము వీటినన్నిటిని ఆక్రమించుకొని [illegible] అలజడికి కారకులైరి.

ఇంతేకాక, ౧౯౧౮ [illegible] కైజరుచక్రవర్తి యొక్క [illegible] రాజ్యాంగమునందు [illegible] నాజీలు ప్రయత్నించుచున్నారు. యువరాజుగా నుండవలసిన [illegible] నాజీపక్షము తరఫున శాసనసభకు ప్రజలచే [illegible] యువరాజు కొన్ని మాసములనుంచి నాజీలతో [illegible] అంగరక్షక [illegible] విషయమే [illegible] కొన్ని సంవత్సరములనుంచి హాలండునందలి దూరోన [illegible] అజ్ఞాతవాసమునందున్న కైజరు చక్రవర్తి [illegible] జర్మనీదేశమునందు [illegible] యిప్పటిలో [illegible] కోరుచున్నారు. కైజరు [illegible] ధర్మ[illegible] ఈ విషయముల [illegible] చరిత్ర [illegible].

దేశమున [illegible] పోయి, నిరంకుశ ప్రభుత్వము [illegible] నిరంకుశ ప్రభుత్వమునందు కైజరు [illegible] విషయము. [illegible] చక్రవర్తి స్వస్థానము [illegible] ౧౯౧౮ లో [illegible] జరిగియుండిన [illegible] [illegible] పొందిన [illegible] సిరసింపగలవు. [illegible] యీ నాజీ కార్యక్రమములను [illegible] పడుచున్నవి. [illegible] సమయములోపల [illegible] నాటి ప్రవృత్తి [illegible] యూరపు [illegible] యుద్ధము రాగలదు,

నాజీ కార్యక్రమము—యూరపుఖండము యొక్క భవిష్యత్తు

ఇక నాజీ కార్యక్రమము ఏ విధముగా ఐరోపా ఖండము యొక్క రాజ్యాంగ, అంతర్జాతీయ విషయములను కారు మారు చేయగలదో విచారింతము. నాజీలయొక్క బాహ్య ప్రపంచ కార్యక్రమము జర్మనీయొక్క సహజమైన ప్రతిభను తిరుగ సంపాదించుటమీద ఆధారపడియున్నది. నాజీలు ౧౯౧౯ లో జరిగిన సంధిపత్రము అక్రమమని దూషించుచున్నారు. గెలుపొందిన రాష్ట్రములు జర్మనీయొక్క బాధ్యతవలననే సంగ్రామము ఉద్భవించినదని తీర్మానించుట జర్మనులకు అగౌరవమని వీరి అభిప్రాయము. జర్మనీయొక్క సముద్రాంతర రాజ్యములను గెలుపొందిన రాష్ట్రములు ఆక్రమించుకొనుట న్యాయవిరుద్ధమని వీరి మతము. ఇదేవిధముగా, అల్సేసు, లోరైను పరగణాలను, ఫ్రాంసుదేశము జర్మనీకి తూర్పు దిశయందున్న పరగణాలను పోలెండుదేశము మరల జర్మనీకి తప్పజెప్పినగాని జర్మనులకు శాంతి యుండజాలదని వీరు శాసించిరి. పైగా, జర్మని ఆయుధ విసర్జన మొనరించుటలుచేసి, గెలుపొందిన రాష్ట్రములు తమయొక్క సైన్యనౌకావిమాన సంపత్తులను ద్విగుణీకృతముచేయుట విషాదకరమై యుండుటయేగాక, అన్యాయమని వీరితలంపు. జర్మను భాషను ఉపయోగించు ప్రజానీకమును జర్మని దేశమును ఉన్నతస్థితికి తీసుకొనివచ్చుటకు ఫీలుండవలయునని వీరి కోరికే. ఇందులకుగాను, ఆస్ట్రియా దేశము జర్మనిలో కలిసిపోవుటకు మార్గము ఏర్పడవలయునని వీరి పట్టుదల. ఇంతేగాక, జర్మనీవద్దనుండి ప్రతి సంవత్సరము గ్రహింపబడుచున్న నష్ట పరిహారపు డబ్బులు రద్దుపరచబడవలెనని, జర్మనులయొక్క ఆర్థిక పరిస్థితులు, తమతో సాటి గట్టెక్కజాలవని వీరియొక్క తీర్మానము. ఇదేవిధముగ యితర విషయములలో గూడ జర్మనీయొక్క పునరుద్ధారణమునకుగాను నాజీలు దారులను త్రొక్కుటకు వీరియున్నారు.

కాని, నాజీలయొక్క ప్రవృత్తి మాత్రము ఐరోపా ఖండము నందియు విచ్ఛిన్నమునకు దారితీయగలదని తోచుచున్నది. యుద్ధానంతర కాలమునందు ఐరోపాఖండము విశేషమైన యిడుములకు పాల్పడెనని పాఠకులకు తెలిసిన విషయమే. సాంఘిక విషయములందేమి, ఆర్థిక విషయములందేమి, రాజకీయ విషయములందేమి, అనూహ్యమైన మార్పులు గత పదునైదు సంవత్సరములయందు జరిగియుండుటచేసి ఐరోపాఖండము క్రొత్తదగు రూపమును దాల్చియుండెను. ఈక్రొత్త పరిస్థితులలో స్థాయి మార్గములకు తావులేదు. ప్రజలలో అలజడి హెచ్చు. అంతర్రాష్ట్రీయ విషయములలో వైషమ్యములను పెంపొందగలదు. నానాజాతి సమితి యుండియున్నను వివిధ రాష్ట్రములవారు తమయొక్క ప్రత్యేక కార్యక్రమములను అవిచ్ఛిన్న సిద్ధాంతములమీద తయారుచేయుచుండిరి. జాతీయ గౌరవమే ప్రధానము. ఈజాతీయ గౌరవమును సంపాదించుటకు న్యాయాన్యాయ వివక్షత యవసరములేదు. తమయొక్క చర్యలమీద తామే న్యాయమూర్తులై యుండుటచేత తప్పొప్పుల పట్టికయనునది వీరి దృక్పథమునందుండజాలదు. యిటలీదేశము ఆల్బేనియా పరగణా తమకు ఆస్ట్రియానుండి రాకలయునన్న జుగోస్లేవియా తీసుకొనినగాని వీలులేదని సిద్ధాంతీకరింప గల్గినది. పోలెండు తనయొక్క సరిహద్దు రద్దుకావలయునని కోరికగల్గి. లిథుయేనియా రాష్ట్రమును పశుబలముచే పీడింపగలిగెను. యిదేవిధముగా, జర్మని ఫ్రాంసునుంచి అల్సేసులోరేను పరగణాలను తీసుకొనుటకు తన సామర్థ్యము మీదనే ఆధారపడియుండుటకు ప్రయత్నము సల్పుచున్నది. ఇందు మూలమున తేలునదేమన, [illegible] యుద్ధ మార్గములన్నియు ఐరోపా ఖండమునందు అవలంబింపబడుచున్నవనియే.

నానాజాతి సమితి పదునాల్గు సంవత్సరముల నుండి అంతర్జాతీయ వైరుధ్యములను శాంతి మార్గమున పరిష్కరించ [illegible] యున్నది. అనేక చిన్న [illegible] నానాజాతి సమితి విజయము నొందియుండె

ను. కాని, రాను రాను జాతి సమితి యొక్క గౌరవము, పలుకుబడులు సన్నగిల్లుచున్నవి. దూర ప్రాచ్య సమస్య విషయములందు జాతి సమితి సంపూర్ణమైన పరాజయమును నొందియున్నది. కొందరు రాజకీయ సిద్ధాంతులు, నానాజాతి సమితి ఐరోపా ఖండ అంతర్రాష్ట్రీయ సమితి యని నుడివి యుండిరి. కాని యూరపుఖండము యొక్క సమస్యలను సాధించుటలో కూడ యీ జాతి సమితి విఫలము కాగలదను నమ్మకము యిప్పటిలో వీరికి కల్గుచున్నది. 1931 లో జర్మని ఆస్ట్రియా దేశములు సుంకములను రద్దు చేసుకొనుటకు గాను ఒడంబడికను తయారు చేయుచుండగా, ఫ్రాంసు, పోలెండు, యిటలీ, జెకోస్లొవేకియా, యింగ్లండులు, యీ ఒడంబడిక న్యాయ విరుద్ధమని సిద్ధాంతీకరించి, యీ విషయమును నానాజాతి సమితి ముందర పెట్టిరి. యీ సమితి యొక్క కార్య నిర్వాహక వర్గమువారు యీవిషయమును, అంతర్జాతీయ న్యాయస్థానము వారియొక్క తీర్పునకు [illegible] తెలియుటకు పంపియుండిరి. యీ విచారణ యిరువదియొక్క రోజులు పట్టెను. యీ విచారణను నేను చూచియుంటిని. పదునైదుగురు యీ ఆస్ట్రోజర్మను సుంకముల ఒడంబడికను అశాస్త్రీయమని మెజారిటీ తీర్పు చెప్పియుండిరి. అంతర్జాతీయ న్యాయస్థానమువారికి మేధాశక్తి కొరతలేదు. కాని, యీ తీర్పు మాత్రము పెద్ద ప్రభుత్వములైన యింగ్లండు ఫ్రాంసు యిటలీలను ఓదార్చుటకుగాను చెప్పినటుల యిటీవల జరిగియుండిన విషయములవలన తెలియనగుచున్నది.

ఇందుమూలమున వ్యక్తీకరింపబడినవి మూడువిషయములు. మొదటిది ఈ నానా జాతిసమితి సామ్రాజ్యములుగల రాష్ట్రములకొరకు గాను నిర్మించబడినదని తెల్లమగుచున్నది. రెండవది, యిండియా యీజిప్టు మున్నగు నిమ్న రాష్ట్రములపైకి వచ్చుటకు నానాజాతిసమితి తోడ్పడజాలదు. [illegible] ఐరోపాఖండ రాష్ట్రముల విషయములలో గూడ ౧౯౧౪—౧౯౧౮ మహా సంగ్రామమునందు ఓడిపోయిన దేశములకు న్యాయము జరుగదు. ఏ యుద్ధమున గెలుపొందిన రాష్ట్రముల వారు నానాజాతి సమితి [illegible] తమయొక్క పలుకుబడిని కాపాడుకొనగలుగుటవలన జర్మని, ఆస్ట్రియా మున్నగు [illegible] రాష్ట్రములకు సమానత్వము కూరదు.

జర్మనీ దేశము [illegible]

పైగా జర్మనీయందు [illegible] [illegible] తరిమి పారద్రోలుటకు [illegible] [illegible] న్యాయము జరు[illegible] [illegible] [illegible] తము యుద్ధ [illegible] [illegible] పూరముగా [illegible] కోరుచున్నారు. నాజీలు నానాజాతి [illegible] అను ప్రత్యేకముగా నానాజాతి [illegible] మాత్రమున ప్రపంచము [illegible] కాని [illegible] ప్రవృత్తి మాత్రము తలపెట్టుటచేత జర్మని ఫ్రాంసుల [illegible] వైషమ్యము నెంపొందించుకొనుచున్న [illegible] ఐరోపాఖండము [illegible] మూలమున గమనింపగలము.

మరియొక మహాసంగ్రామము వచ్చినచో పాశ్చాత్య నాగరికత, పార్లమెంటు విధానములు అడుగంటగలవు. పదునైదు సంవత్సరముల గడువు దాటినతరువాత కూడ పాశ్చాత్య నాగరికత ౧౯౧౪, ౧౯౧౮ మహా సంగ్రామముయొక్క దుష్ఫలితములయొక్క బాధనుండి తప్పించుకొనజాలక పోయెను. ప్రస్తుతము ఐరోపాఖండమునందు రెండుకోట్ల జనులకు [illegible] లేదు, ఆర్థికమాంద్యము వలన పీడింపబడుచున్న కష్టములకు మితిలేదు, పరిశ్రమలు అడుగంటినవి. క్షామము వీరిని ఎదుర్కొనుచున్నది. మరియొక యుద్ధము తటస్థించినచో పాశ్చాత్య నాగరికత, సాంఘిక సాంప్రదాయములు దివాలా తీయగలవు.

హిట్లరు నాయకుని ప్రవృత్తియొక్క పర్యవసానమిది జర్మనీకి న్యాయము జరుగనిచో ఐరోపా ఖండము విచ్ఛిన్నము కాగలదు.

జపాను జాతిసమితి నుండి చాలించుకొనుట

జాతి సమితి నుండి చాలించుకొనుచున్నట్లు తెలియజేయు నోటీసును జపాను పంపినది. [illegible] లేకుండునట్లు [illegible] సమన్వయించుటకు సాధ్యము [illegible] విధులకు ఎక్కువ ప్రాముఖ్యమును జాతి సమితి యిచ్చినది [illegible] యితర సంధులకును అర్థము తీయుటలో జాతి సమితికిని జపానుకును చాలా తీవ్రమైన భేదము కలదనియు ఆ నోటీసు తెల్పుచున్నది. నోటీసు అమలు పరుచుటకు యింక రెండేండ్లు జరుగవలయును. జపాను విడిపోయిన తరువాతకూడ జాతి సమితికి [illegible] స్థాపన ప్రయత్నములలో తోడ్పడుచుండ గలదని నోటీసు స్పష్టము చేయుచున్నది.

పట్న పురపాలక సంఘము

పన్నులను తగ్గించు విషయము

(ఒక ఆక్షేపణ)

[illegible] పట్నము [illegible] సంఘము వారు ఇటీవల కొంత కాలము క్రిందట సభాసదులలో కొందరి ఒక ఆర్థిక ఉపసంఘము (ఫైనాన్సు కమిటీ) గా నేర్పరచి మునిసిపాలిటీ (పురపాలక సంఘము) యొక్క ఆదాయమును వృద్ధిచేయవలసిన మార్గములను సూచింపవలసినదిగా కోరిరి. ఆ యుపసంఘము వారు మునిసిపలు పన్నులను [illegible] అయినను నేటికి పన్నెండువరకు హెచ్చించుట అవసరమని సూచించిరి. ఈ విషయమును పురపాలక సంఘము వారు అను మాసముల క్రిందటనే అవగాహన [illegible] పరిశీలించి సభలోనే చర్చలు జరిపియుండిరి. అట్టి చర్చలు [illegible] ముఖమున తెలుపబడినచో లేదో [illegible]. కాని [illegible] ఉండినచో చాల బాగగా నుండెడిది. పన్నులు హెచ్చింపవలయునన్న సిఫారసును తీవ్రముగా ఖండించిన సభాసదుడు శ్రీయుత రామచంద్ర [illegible] గారిని [illegible] చెప్పవలసి యున్నది. వీరు నివేదికను [illegible] ఖండించిరి. ఉపసంఘము అప్రస్తుతాంశములను [illegible] హుజూరు మనుష్యుల ప్రశ్నలను, ఉపసంఘముచ్చారు [illegible]. వీరు ఫలితమును పోల్చిచూడు. ఉపసంఘము వారు, [illegible] ఎందుకు కష్టముపడుచున్నారో అనగా బజెట్టునందలి గడ్డ [illegible] నిరూపించిరి. నగరమున [illegible] వచ్చిన [illegible] సౌకర్యములు [illegible] ప్రదేశములందు [illegible] వివరించిరి. [illegible] నివాసములకేమి [illegible] వీధుల [illegible] నగరాభివృద్ధికొరకు [illegible] పన్నులను హెచ్చించి పేదవారలను బాధించుట [illegible] కాదనిరి. బొంబాయి మద్రాసు నగరములలో హెచ్చు పన్నులు వసూలగుచున్నమాట నిజమే కాని అక్కడి పౌరులకు మునిసిపాలిటి ఎన్నియో సౌకర్యములు [illegible] సౌకర్యముల [illegible] అవసరము లేకుండ, పన్నులు హెచ్చించు విషయములో మాత్రము మద్రాసు బొంబాయి నగరములతో పోల్చుట [illegible] న్యాయము కాదని శ్రీయుత [illegible] గారు యుక్తి యుక్తముగాను, సహృదయముగాను, నిపుణముగాను వివరించిరి. శ్రీయుత పింగళి వెంకటరామా రెడ్డి గారును [illegible] గారితో ఏకీభవించిరి. వారును పన్నులు హెచ్చించుటకు ఇది సరియైన సమయము కాదని గట్టిగా వక్కాణించిరి. తరువాత ఈ నివేదికను కొందరు సభాసదుల ప్రత్యేక ఉపసంఘము [illegible] ఉంచవలయునని, యా ప్రత్యేక ఉపసంఘము వారందరు ఈ నివేదికను బాగుగా పరిశీలించిన మీదట పన్నుల హెచ్చింపును గురించి తమ [illegible] వచ్చునవియు యొక మధ్యమార్గమును సూచించిరి. [illegible] బహుజనాభిప్రాయము ననుసరించి ప్రత్యేక సంఘము ఏర్పడినది. ఆ ప్రత్యేక సంఘము ఈ విషయమున ఏమి చేసినదో తెలియదు. సభా సమస్తైన వారికి తెలిపి యుండవచ్చును. బహుశః పన్నులు హెచ్చించు పక్షమే బలపడునని నాకు అనుమానము కలదు. అది న్యాయమే యైనను ప్రజాపక్షము [illegible] మన నగరమున లేనేలేదు. పురపాలక సంఘమువారికి పన్నులిప్పుటయే తమ కర్తవ్యమని నగరవాసులు తలంచు చున్నారు కాని, తామిచ్చిన పన్నులు ఏ వ్యయమగుచున్నది యు తెలిసికొనుటకే లేదు. మునిసిపలు [illegible] పనిచేయు [illegible] పన్నులు చెల్లించువారికి [illegible] లేదు. 'ఎన్నుకొనబడిన' మునిసిపల్ కౌన్సిలర్లు [illegible] ఎవరి ఇష్టము పైన ఎన్నుకొనబడుచున్నారు? ఎన్నికల [illegible] కలదా? లేదు. మునిసిపలు శాసనము [illegible] లేదు. ఎంతకాలమునుండి [illegible] శాసన సభలో నున్నది! ము[illegible]ప్రుదియారేండ్లనుండి. ఎందుకు బయటబడదు? ఏమో తెలియదు. శాసనసభ మన రాజ్యములో ఏర్పడి ఎంతకాలమైనది? యిప్పటి ఎనిమిదేండ్లు శాసన నిర్మాణ సభలో ప్రజల ప్రతినిధు లెందరైన ఈ విషయమున తొందర చేయరు? ప్రజల ప్రతినిధులు శాసనసభలో లేనేలేరు! ఈ విధముగా [illegible] కలిగించిన [illegible] కదుపుటకు [illegible] కలవు.

పన్నులు చెల్లించువారి సంఘ [illegible] కలదా? లేదు. ఎందుకు లేదు? అంతటి ఏమి ప్రయోజనము, వారిమాట ఎవరు వినెదరు? ఎవరును వినరు.

'[illegible] మీద నిర్బంధించినచో', మునిసిపాలిటీ ఎవరితో తోచుటలేదు. ప్రజలకు కాదు. పన్ను లిచ్చువారికి కాదు. [illegible] ఎన్నుకొనబడని కొందరు సభాసదులది. ఈ సభాసదుల ఒక్కొకరు ఏండ్లకొలది సభలో నుండుచున్నారు! [illegible] ప్రభుత్వాధికారులలో, లేక ప్రభుత్వానుగ్రహమును కాంక్షించువారిలో కలరు. ఇద్దరు ముగ్గురు [illegible] కలవారున్నను అల్పసంఖ్యాకులగుటవలన [illegible] కలుగుచున్నది.

ఇట్టి పరిస్థితులలో పన్నులు నూరి [illegible] నుండి నూటికి [illegible] వరకు ఏల హెచ్చవు?

పన్నులు హెచ్చించు విషయములో బొంబాయి [illegible] మద్రాసుల ఉదాహరణము ఏల తీసికొనబడెను!

పార్లమెంటులో జాయింటు కమిటీనిగూర్చి ప్రభుత్వ తీర్మానము

[illegible] కన్సర్వేటివులకు లొంగిపోయిరని బ్రిటిషు పత్రికలు ప్రకటించుట

కన్సర్వేటివుల అభిప్రాయము

లండన్, మార్చి [illegible]:—

[illegible] కమిటీని యేర్పరచు విషయమున దొరతనము వారు పార్లమెంటులో ప్రవేశపెట్టదలచిన తీర్మానమును గూర్చి, పత్రికలు ఆశ్చర్యమును వెల్లడించెను.

డెయిలీ మెయిలు

"భావిభారత రాజ్యాంగ విధానమును గూర్చి యిపుడు పార్లమెంటు చర్చింప నవసరము లేదని దొరతనమువారు స్పష్టపరచిరి. కన్సర్వేటివులలో అధిక సంఖ్యాకులు ప్రభుత్వవిధానమునకు ప్రతికూలురుగ నుండుటవలననే దొరతనము వారిట్లు [illegible] యవలసివచ్చినది."

మాంచెస్టరు గార్డియను

"శ్వేతపత్రమునుపైని పార్లమెంటువారు తమ అభిప్రాయమును నిప్పుడు తెలుప నవసరము లేదని దొరతనమువారు ప్రకటించెదరని చర్చిలు [illegible] తలచియుండలేదు. గాన వారికి చాల ఆశ్చర్యము కలిగినది. దొరతనమువారు కన్సర్వేటివులకు లొంగిపోయిరని కొందరు తలచుచున్నారు. జాయింటు కమిటీ నివేదిక తెలుపడు వరకును పార్లమెంటువారు శ్వేతపత్రమును గూర్చి చర్చింపనవసరము లేకుండ చేయుటలో దొరతనమువారు చాల వివేకమును చూపించిరని కొందరు తలచుచున్నారు."

మార్నింగు పోస్టు

"దొరతనమువారు కన్సర్వేటివులకు పూర్తిగా లొంగిపోయినట్లు [illegible]. దొరతనము వారు తమ విధానమును [illegible] ఎవరును తలపగూడదు. శ్వేతపత్రములో ఏ మార్పును చూపించకనే సలెక్టుకమిటీవారు దాని నామోదించెదరు."

పీ[illegible]కాష్టుగారి [illegible]

[illegible] దొరతనమువారి [illegible] చాల [illegible] కనబడుచున్నది. దొరతనము [illegible] వచ్చిరి. శ్వేతపత్రమును [illegible] యమును తెలుప [illegible] విచారించబడు [illegible] చర్చలో [illegible] దొరతనమువారు [illegible] లేదు గాన [illegible] అని పేర్కొ[illegible] సభలో [illegible] విరి."

(రాయిటరు)

వివిధవార్తలు

చల్లడముచేసిన నేరము!
న్యూయార్కు ట్రాఫికు బందగుట

ఈమధ్య కొందరు ఆలోకీపుష్టు సినిమ కన్యలనుచూచి మిస్ జోసి కమ్మింగ్స్ అను ఆమె చల్లడముధరించి న్యూయార్కు నగరమధ్యమున నడువపోగను అనేకులు ఆమెను చూచుటకు గుంపులుగూడుటవలన నగరవీధిలోజరుగు ట్రాఫికు బందయ్యెను.

ఎవరివల్ల ట్రాఫికు బందుఆగునో వారిని పోలీసులు పట్టుకొందురుకదా ఇపుడు ఒకపోలీసు జోసికమ్మింగ్సు అను పట్టుకొని మేజిస్ట్రేటు వద్దకు తీసికొనిపోయెను కాని ఆమె తప్పేమియులేదని చెప్పెను మరియు చల్లడముతోనున్న ఆమెతోడ ఫోటోగ్రాఫు తీయించుకొనుటకుకూడా అంగీకరించెను

౧గం ముండ రగడ

అప్పలస్వామి — అన్నపూర్ణల అతుకు

(విశాఖ నండి)

గత జూన్ నెల ౨౩ వ తేదీ ఉదయం ౧౦ గంటల సమయమున అప్పలస్వామి [illegible] తిరుగా [illegible] ౩౫ వ వీధిలోగుండా పోవుచుండగు అన్నపూర్ణమ్మ అను స్త్రీ వీనిని ఎదిరించి కండ్లలో మిరపకాయల కారం కొట్టకత్తితో పొడిచెను అప్పలస్వామి అంతకుపూర్వ మీమెను [illegible] యుండెను. కత్తితో [illegible] మకొనియుండి అనాటికి [illegible] లకు పూర్వమే [illegible] చిపెట్టెనట

అన్నపూర్ణమ్మ అప్పలస్వామి తనకు తానే పొడుచుకొని [illegible] అప్పలస్వామి [illegible] యుండి [illegible] వేయుటవలన అతడు పగదీర్చు కొనుటకై యిట్లు కేసు పెట్టెనని తెలిపెను

న్యాయమూర్తి అన్నపూర్ణమ్మ మాటలను విశ్వసింపక ఎవరును యిట్టి తెలివితక్కువగా తనకు దాను పొడుచుకొనడని చెప్పి ఈ నెల ౧౬ వ తేదీని అన్నపూర్ణమ్మకు ౬ మాసములు కఠిన శిక్ష విధించిరి

ఒంటెకడుపులో మనిషి శరీరము

ఈ మధ్య నెల్లూరుజిల్లా కంచుకూరు తాలూకాలో చేరిన దాగకాని పాడు అన్నేగామమందు హరిజనులనువారి చూడబట్టి చనిపోయినపుడు దానిని ఛేదింపగా, దాని కడుపులో ఒక మనుష్య శరీరము కనబడెను ప్రాణములేదు శిరస్సు, చెవులు, చేతులు, చర్మము మొదలగు అంగములన్నియు మనుష్యునికి వలెనే యుండెను తోకలేదు. జనులు గుంపులు గుంపులుగా వచ్చిచూచిరి.

విమానము యింటిపై బడుట

౨౦ మంది మరణించుట

ఓక్లెండు (కాలిఫోర్నియా)లో ఒక విమానము తుపానులో ప్రయాణము చేయుచుండగా దానిని నడుపువానికి ఎత్తు సరిగా తెలియక పొరపాటు అగుటచేత విమానము డమాయని నేల మీదపడెను నడుపువాడును యిద్దరు ప్రయాణీకులును చచ్చిరి ఆ విమానము ఒక యింటిమీద పడినందున యింటిలో భోజనము చేయుచున్న ౬ గురు చచ్చిరి వారు పోర్చుగీసువారు

రూ ౬౫౦౦౦ ల బూడిదె

బొంబాయిలో మార్చి ౨౮ వ తేది నాయగను క్రిస్టెం మిల్లుయొక్క పత్తిగోడౌను తగులబడి రు ౬౫౦౦౦ ల వరకు నష్టము కలిగెను ౧౨౦౦ పత్తి బేళ్లు బూడిదయయ్యెను ౨౦౦౦ బేళ్లు సగము చెడినవి బైకుల్లా మొదలగు చోట్లనుండి ఫైరు యింజనులు వచ్చి అరగంటలో సర్వమును చల్లార్చెను

బంగారు ఎగుమతి

మార్చి ౨౪ వ తేదితో ముగియువారమందు బొంబాయి రేవునుండి ఎగుమతి చేయబడిన బంగారము విలువ రూ ౧౬౦,౨౯౫,౬౩౩ లు ఈవిలువ పోయిన వారమునకంటె రూ ౩౧౧౫,౨౫౨ లు తక్కువ ఇంగ్లండులో బంగారు నాణ్యములచలామణి రద్దుచేయబడి నప్పటినుండి యింతవరకు రూ ౧౧౧౯౯౬౯౩౩౧౦ ల విలువగల బంగారము బొంబాయినుండి ఎగుమతి చేయబడెను

సబిన్స్పెక్టరు కాల్చివేయబడుట

చిట్టగాంగుకు సమీపమున పటియా పోలీసు ఠాణాకు అధికారియగు సబిన్స్పెక్టరు ముఖంలాల దీక్షితు గారు మార్చి ౨౬ వ తేదినాడు కొందరిచే కాల్చివేయబడిరి పటియాలో నున్న ప్రక్కలను [illegible] పొదల్లో [illegible] మిక్కిలి మెలకువతో శోధన చేయబడుచున్నది కాల్చినవాండ్లు విప్లవకారులని యనుమానము.

జర్మనీలో జ్యూలకష్టములు

వారి ప్రతిక్రియ ప్రయత్నము

ఈమధ్య హిట్లరుగారి ప్రభుత్వము వచ్చినప్పటినుండి జర్మనీలో జ్యూలు నానావిధముల [illegible] కలుగుచున్నవి వారి వ్యాపారమునకు ఆటంకములు కల్పింపబడినవి తాంచిక్కులు యింకను కల్పింపబడుచున్నవి యున్నందున బ్రిటిషు సామ్రాజ్యమందలి జ్యూల తరఫున లండనులో ప్రతినిధులందరు కూడి సభజేసి జర్మనిలో జ్యూలకు స్వాతంత్ర్యము వ్యాపారము ఒసగబడవలెనని [illegible] సర్వప్రయత్నములను చేయవలెనని తీర్మానింపబడెను

ఈలోగా జ్యూలు జర్మనీవస్తువులను బహిష్కరించుచున్నారు జ్యూలకు సంబంధించిన ఒక పత్రికవారు [illegible] తమకు కావలసిన యంత్రములకై మొదట జర్మనీకి ఆర్డరు యిచ్చియుండిరి ఇప్పుడు దానిని మార్చి స్విట్జర్లాండుకు ఆర్డరిచ్చినారు

కాంగ్రెసు వారిపై పోలీసుల కాల్పులు

మార్చి ౨౮ వ తేదినాడు జల్పైగురి జిల్లాలో ఒక గ్రామములో ఏడాది సంతదగ్గర చేరవచ్చిన సరకులను [illegible] కొందరు కాంగ్రెసువారు చేరి పికెటింగు చేయుచుండగా అక్కడకు వచ్చిన పోలీసులు తుపాకులు కాల్చిరి అదెబ్బకు ఒకరు చచ్చిరి అనేకులకు గాయములు తగిలెను వివరములు తెలియుటలేదు

దక్షిణ మితవాదుల అభిప్రాయము

తెల్లకాగితము

సౌత్ ఇండియన్ లిబరల్ ఫెడరేషను యొక్క యెక్సిక్యూటివ్ కమిటీ మార్చి ౨౬ వ తేదీ మద్రాసులో సర్ పి ఎస్ శివస్వామి అయ్యరు గారి అధ్యక్షతకింద [illegible] గారు తెల్ల కాగితమందలి సూచనలను గూర్చి చేసిన తీర్మానములను [illegible] చెను.

తెల్ల కాగితమందలి సూచనలలో మినహాయింపులు మొదలగు అనేక విషయములు మార్పుచేసి సవరింపబడినచో గాని రాష్ట్రములయందును కేంద్రమందును బాధ్యతాయుత ప్రభుత్వము నిజము కాజాలదనియు అయినను క్రొత్త పరిపాలనా పద్ధతిని పనిచేయించుటకు అందరును సంసిద్ధులై యుండవలెననియు తీర్మానములు తెల్పుచున్నవి

అఖిల భారత దేశపు ఫెడరేషను స్థాపించుట సాధ్యము గానప్పుడు వెంటనే బ్రిటిషు యిండియా రాష్ట్రములలోను కేంద్రమందును బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపింప వలయునని కమిటీవారు తమ యభిప్రాయ మనిరి

మంత్రరాజు పల్లి

మహాత్మాగాంధీ మహావీరు పుస్తక భాండాగారము
ప్రథమ వార్షిక నివేదిక

ఈ గ్రంథాలయము స్థాపించి అంగీరస సం॥ర పుష్య బ॥ ౫ వరకు సంవత్సరము పూర్తి కాబడినది. స్థాపిత తేది మొదలుకొని సంవత్సరాంతం వరకు దాదాపు (౩౦) కి గ్రంథసంఖ్య పెరిగినది. ౧౦ మంది సభ్యులు గ్రంథములు తీసుకొన్నట్లు పఠించుచుండెదరు. ఈ పదిమంది సభ్యుల అభిమానమున్నంత కాలము ఈ గ్రంథాలయ పురోభివృద్ధికి కారణముగా యున్నది. ముందు కాగలదని గూడ యూహించుచున్నాను.

ఆదాయవ్యయ పట్టి

సం ఖ్య	వివరము	ఆదాయము	వ్యయము	నిలువ
1	మొత్తం చందాల రాబడి	44_3_0		
1.	దీపుకా చేయించినందుకు		4_3_6	
2	గాయత్రీ పటమునకు	...	1_0 0	
3	నాయకుల పటములు	...	2_4_0	
4	కృష్ణా పత్రికకు	...	4_10_0	
5.	ఆంధ్ర దినపత్రిక మూడు నెలలకు	.	7_0_0	
6	గోలకొండ పత్రికకు		7_6_0	
7.	రిజిష్టరీలు తెల్లకాగితములు	. .	0_11_0	
8.	గ్రంథములు తెప్పించినందుకు	. .	16_1_0	
9	గ్రంథాలయ ముద్ర చేయించినందుకు	...	1_11_6	
	మొత్తము	44_3_0	44_3_0	0_0_0

ద్వితీయ సంవత్సరమునకు ఈ క్రింద పేర్కొనిన వారలను కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనవయినది.

కార్య నిర్వాహకులు

1. కోమరగిరి వెంకట రంగారావుగారు — అధ్యక్షుడు
2. నారపరాజు హనుమంత నర్సింహారావుగారు — ఉపాధ్యక్షుడు
3. మంత్రిపగడ వెంకటేశ్వరరావుగారు — కార్యదర్శి
4. తిరుమలచిన్న క్రిష్ణారెడ్డిగారు — సహాయ కార్యదర్శి
5. తోట వెంకన్నగారు — పుస్తకాధ్యక్షుడు

పాలక సభ్యులు

1. కొండపల్లి రంగారావుగారు
2. కాటికొండ కనకయ్యగారు
3. పెండ్యాల కాశయ్యగారు
4. వెల్లాల వెంకయ్యగారు
5. గడిపూడి కోటయ్యగారు
6. తిరుపురప్పు శివరామయ్యగారు.

సూచన

చందా ద్రవ్యము పుస్తకాధ్యక్షుని వద్ద నుంచుటకు తీర్మానించ నయినది

అసంతృప్తికరము, ఆశాభంగము

'తెల్లకాగితమును' గూర్చిన తీర్మానము

బీహారు శాసనసభ నిరాసభావము

బీహారు శాసన సభలో "తెల్లకాగితమును" గూర్చి చర్చజరిగెను. సచ్చిదానందసింహాగారు ఆ పత్రమందలి సూచనలు అసంతృప్తికరములని తెలుపు సవరణను ప్రతిపాదించెను. బ్రిటిషు ప్రధాన మంత్రియు రాజ ప్రతినిధియు యిండియాకు యివ్వబడబోవునది కనబడా అనుభవించు నటువంటి స్వరాజ్యమని సూచించి యుండిరనియు, తెల్లకాగితము ఆ సూచనకు అనుకూలముగ లేదనియు, అందలి సూచనలు చాలామట్టుకు మార్చబడినగాని మళ్లీగలభా అందువల్ల అధికారు ల తీవ్రత హెచ్చుననియు సింహాగారనిరి

తర్వాత లోకనాథ మహంతిగారు మరియొక సవరణ తెచ్చిరి ఒరిస్సా రాష్ట్రములో పర్లాకిమిడి మొదలగు ... కములు చేర్చబడే వరకులు ఒరిస్సా ఆశాభంగ మొందినారని ఆ సూచన స్పష్టముచేసెను. మరికొంత చర్చ జరిగిన తరువాత ఈరెండు సవరణలును ఆమోదింపబడెను.

బూర్గంపాడు
(స్వకీయవిలేఖరి)

పులివేట

వరంగలుజిల్లా ౨౩_౬_౧౯౩౮_౫:—

హైదరాబాదు రెసిడెంటు సాహెబ్ అలిజాన్ బహాదరు, విరుటీవలె నీ సంవత్సరము పులివేటకై పాలవంచ ముకామునకు దయచేసియున్నారు. వీరిని నాగవరము వంటిక పులివధింపబడినది పాలవంచసంస్థానము ప్రభువులైన శ్రీ రాజావిజయ అప్పరావు బహద్దరువారు శ్రీరెసిడెంటుబహాద్దరు వారి గౌరవార్థమై వచ్చియున్నారు సంస్థానం మొఖతెసిల్ దారు కొండిపల్లి వెంకటరామారావుగారున్ను శ్రీ. యస్. దుర్గయ్య ... పాలవంచ తాలూకా తహశీల్దారు గారున్ను వేటకై ... యేర్పాటులను మిక్కిలి శ్రద్ధతో నియమముగా గావించియున్నారు

భద్రాద్రి శ్రీ ... వమి

ప్రభుత్వము వారి సెలవ యీ ... వలయు సౌకర్యములు సమకూర్చబడుచున్నవి. (బహ్మశ్రీ ఆంధ్రవాల్మీకి వావిళ్ల కొలను సుబ్బారావు (వాసుదాసస్వామి)గారు భక్తబృందముతో భద్రాచలమునకు దయచేసియున్నారు. కళ్యాణోత్సవ మహోత్సవములకు స్వామివారు కాలినడకన బెజవాడనుండి సీతారామ క్షేత్రమునకు దయచేయుచుండుట గమనింపదగిన విశేషము వీరు యిప్పటి సంవత్సరములకు పూర్వము తమచే రచించబడిన కౌసల్యా పరిణయమును శ్రీరామచంద్రమూర్తి సన్నిధిలో కృతిసమర్పణ గావింపవచ్చియున్నారు. శ్రీరామనవమి మహోత్సవము ఇచటినుండి శ్రీస్వామివారు సత్తెనపల్లి మార్గముగా ఒంటి మిట్టకు తిరిగి వెళ్లెదరు.

ప్రకటన

మా పత్రికకు క్రింద దెలిపిన స్థలములలో విలేఖకులు కావలెను:—

మహబూబునగరు	గద్వాల
వరంగల్లు	అమరచింత
కరీంనగరము	వనపర్తి
మెదకు	కొల్లాపురము

వివరములకు వ్రాసి కనుగొనుడు

సంపాదకుడు

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ చైత్ర శు॥ ౩

బుధవారము

ఆంధ్రులకు శ్రీముఖము

మొన్నటి సోమవారముతో అంగీరస సంవత్సరము ముగిసినది, శ్రీముఖసంవత్సరము ఆరంభమైనది ఈ నూతనసంవత్సర ప్రారంభ సమయమున మన మింతవరకు సాధించిన కార్యములన్నింటిని ఒకసారి లెక్కపెట్టి మన యభివృద్ధికి యింకను సాధింపవలసిన వాటినిగురించి ఆలోచించుట మంచిది. ఇట్లు చేయుటవలన మనలక్ష్యము మన దృష్టిలోనుండును ప్రస్తుతము నిజాంరాష్ట్రాంధ్రులు ఏస్థితియందున్నారు?

ఎవరి యభివృద్ధికైనను విద్య మొట్టమొదటి మెట్టు ఆవిద్య మాతృభాషలో నుండవలయునని శాస్త్రజ్ఞులందరును ఏకాభిప్రాయముతోనున్నారు ఈరాష్ట్రమందు ఆంధ్రజనులు విశేషభాగముగ నున్నను వారికనుకూలమైన విద్య లభింపకున్నది. ప్రభుత్వమువారి పాఠశాలలలో విద్య ఉర్దూభాషయందు నేర్పబడుచున్నది. ప్రకృతి సాధ్యమైనంత యభివృద్ధి పొందుటకు సొంతభాషలో విద్య సంపాదింపవలయును ఆంధ్రభాషలో విద్యనేర్పు పద్ధతి నేర్పరచుకొనుటకై ఆంధ్రులు యింకను ప్రయత్నింపవలసియున్నది

ఇపుడు అనేక నాగరిక రాష్ట్రములలో ప్రజలు భారతీయులకంటె ఎన్నిరెట్లో అభివృద్ధి చెందగల్గుటకు వా రనుభవించు స్వాతంత్ర్యము ఒక ముఖ్యసహాయము. ప్రజలు స్వాతంత్ర్యము గల్గియుండుటవలన తామనుభవించు కష్టసుఖములను ప్రభుత్వమువారికి దెలియజేసి తమ కష్టములను బాపుకొనగల్గుదురు. సభలు మొదలగునవి యిందుకు సాధనములు. ఈరాష్ట్రమందు వాక్స్వాతంత్ర్యమునకు గస్తీనిషాను ౫౩ పెద్ద బాధకముగా నున్నది. ఆంధ్రజన మహాసభను జరుపవలెనని ప్రభుత్వమువారి యనుమతికోరగా, దుర్భరమైన జమానతు ఒకషరత్తుగ చేయబడినది అంతటితో ఆంధ్రులయభివృద్ధిని నిలబెట్టి సమావేశపరుపవలచిన మహాసభ నిలిచిపోవలసినదయ్యెను ఈ గస్తీని రద్దుజేయించుటకై ఈమధ్యనే కొందరు నాయకులు ప్రభుత్వరక్షణ శాఖామాత్యవర్యునితో రాయబారము జరిపిరి. దీనిఫలితము యేమగునో ముందు చూడవలసియున్నది.

ఒక రాష్ట్రమందు ప్రజల యభివృద్ధికి తోడ్పడు ముఖ్యసాధనములలో పత్రికలొకటి మహమ్మద నిజాంరాష్ట్రమందలి ఆంధ్రుల యభివృద్ధిని కాపాడు నుద్దేశ్యముతో మే మీ గోల్కొండపత్రికను ౬ యేండ్లుగా నిర్వహించితిమి ఆంధ్రసోదరుల న్యాయమైన కోర్కెలనన్నింటిని ప్రభుత్వమువారి హృదయమునకు దెచ్చుటకై మా శక్తికొలది యత్నించియుంటిమి ఆంధ్రసోదరుల ప్రోత్సాహముతో మాసేవను ద్విగుణీకృతోత్సాహముతో నిర్వర్తింపగలమని యూహించుచున్నాము నిజాంరాష్ట్రాంధ్రులసంఖ్యనుబట్టి చూచుచో మాకు ప్రోత్సాహము నీయదగినవారు యింకను ఎందరో గలరు వారందరు మాకు తోడ్పడి వారి స్వాతంత్ర్యమును అభివృద్ధిని పోషించుకొనెదరుగాక

ప్రపంచమంతయు యిపుడు మహావేగముగ మారిపోవుచున్నది. ఆమార్పులు అనేకాని యను కొనకముందే అంతటను వ్యాపించి పనిచేయుచున్నవి కాబట్టి పత్రికలవలన చుట్టుదేశముల పరిస్థితు లెట్లున్నవియు గమనించనివారు యిట్టి మార్పులకు ఆకస్మికముగా వశమగుటయు అభివృద్ధియందు వెనుకబడుటయు తటస్థింపవచ్చును. కావున పత్రికల అవసరము స్పష్టము

ఆంధ్రుల నూతనసంవత్సరము వసంతఋతువుతో ప్రారంభమగుట విశేషము ఈ సమయము ఆంధ్రులు క్షేమశ్రేయస్సులు మంచి పట్టుదలతో పాటుపడునట్లు దీక్షవహించుటకు ఉత్సాహకరమైన సమయము కాబట్టి ఈ సమయములో నిజాంరాష్ట్రాంధ్రులు అస్పృశ్యత బాల్యవివాహములు మొదలగు సంఘదోషములను నిర్మూలించి తమయభివృద్ధికై బ్రిటిషు రాష్ట్రీయులతోపాటు ముందంజ వేయుటకు పూనుకొని యుండురని సమ్మానము

సవరణలు

గత శనివారము పత్రిక (సంపుటము ౭ సంచిక ౫౭) లో ౧౦వ పుటయందు (ప్రభుత్వము [illegible]) అను శీర్షికను దానిక్రింద యివ్వబడిన విషయమునకును సంబంధము లేదు. అసలు యివ్వబడినవార్త యొక్క సరియైన శీర్షిక (మైసూరు ప్రజాప్రతినిధిసమావేశ కృషియు సమావేశము) అని యుండవలసినది. పొరపాటున శీర్షిక వ్యత్యస్తమైనది.

మరియు ఆసంచికలోనే [illegible] వంతు [illegible] అని [illegible] అని పొరపాటైనది. పాఠకులు [illegible] గ్రహింపగలరు.

ప్రకటింపబడని వార్త

గాలిపల్లి ఆమీనుగారి దుండగములు ఏకొ ఏక ముసల్మాన్ నిషాన్‌పషాన్ హిందూకో నొక మారేగా అను శీర్షికతోను

[illegible]వారుపేట గాలిపల్లి జాల్‌జవారి [illegible] [illegible]

అందరికి [illegible] అను శీర్షికతోను

వచ్చినవార్తల సత్యమును కనుగొనుటకై మహఘన నిజాంప్రభుత్వమువారి రక్షకశాఖయొక్క డైరెక్టరు జనరలుగారికిని వార్తాలయముయొక్క డైరెక్టరు జనరలుగారికిని వ్రాసియున్నాము రక్షకశాఖయొక్క డైరెక్టరు జనరలుగారు శ్రద్ధతో విషయమును విచారించుచున్నట్లు తెలిసికొని సంతసించుచున్నాము. వివరములు తెలిసినపిమ్మట పాఠకులు యథార్థమును గ్రహింపగలరు

నిజాం రాష్ట్రములో వర్షపాతము

౧౩౪౧-౪౨ ఫ॥ ౧ మూడవ మొదటిభాగము

[illegible] డైరెక్టరుగారిట్లు చెప్పుచున్నారు —

[illegible] తో ముగిసిన [illegible] [illegible] లెక్కలనుబట్టి చూడగా, ఇండియాలో వర్షపాతము ప్రదేశమునందు [illegible], ఆరుమాసములలో ఈరాష్ట్రములో వర్షపాతము భాగము ౧౦౦ కి ఒకభాగము.

[illegible] తో [illegible] సంవత్సరము [illegible] [illegible] ఫలితము [illegible] తెలుపబడియున్నది

[illegible]

[illegible]

[illegible]

స్థానిక వార్తలు

మహారాజా బహద్దరు గారి తమ జాగీరుకు పోవుట

సర్కారి జిల్లాలో మహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహద్దరు గారి జాగీరుయందు ప్రయాణము చేసిరి మార్చి ౯వ తేది నాడు మహా శ్రీ నిజాము గారు ఆరోగ్యము విజయం చేయుటకు ప్రయాణమగుటకై స్వాగతమిచ్చుటకై మహారాజా బహద్దరు గారు ౧౨వ తేది ఉదయమున తమ జాగీరును పోవుటకై బయలుదేరినారు

బ్రెంధిగారు ఇంగ్లండునకు

సర్ రిచర్డ్ చన్విక్కు బ్రెంధ్ దొరగారు మార్చి ౧౩వ తేదినాడు ఉదయమున ఇంగ్లండునకు పోవుటకై హైదరాబాదు వదలినారు. వారిస్థానములో టాస్కరుదొరగారు పనిచేయుచుండ నిర్ణయమైనది. ఇప్పుడు కమిషనరగు నవాబు రసు జంగుగారు ఫైనాన్సు సెక్రటరీగారును, డిప్యూటీ కస్టమ్సు కమిషనరు మొహియుద్దీను మహమ్మదుగారు కమిషనరుగాను పనిచేయుదురు

రఫియున్నిసాన్ బేగముకు ౫ సాయిగా పల్లెలు

నిజాముల్ ఉమ్రా సాయిగా యొక్క ౫ పల్లెలు— శెయిర్ బేగ్లా, వకీల్ గావ్, బహదూర్ పల్లె, మియాన్ పూర్, మల్లిగూడ—ఇవి నవాబ్ ఎక్బల్ ఉద్దౌలాగారి సోదరీమణియగు రఫియున్నిసాన్ బేగముకు ఇవ్వబడినవని తెలియుచున్నది

సెనేటు సూచన భగ్నమగుట

ఉస్మానియా విశ్వవిద్యాలయము యొక్క సెనేటు సభవారు ఇదివరకు త్వరగా కొన్ని యేర్పాటుచేయవలెనని సూచించిరి [illegible] వారు ఆమోదించలేదు. అందుచే ఒప్పుకొనలేదు

జెనానా కళాశాలకు ప్రవేశము

నాంపల్లి జెనానా కళాశాల పరీక్షకై [illegible] ప్రారంభించిరి. [illegible] ప్రధానోపాధ్యాయురాలగు [illegible] గారు స్వాగతమిచ్చిరి. యువరాణిగారు [illegible] సంతోషించిరి. యువరాణిగారి పరీక్ష [illegible] సెలవు ఒసగబడెను.

నవాబ్ [illegible] బహద్దరుగారు ౭ పులులతోను ౪ ఎలుగులతోను మరలుట

[illegible] నవాబ్ [illegible] ౭ పులులతోను ౪ ఎలుగుబంట్లతోను [illegible] తెలియుచున్నది

ఉస్మానియా విద్యాలయము!

[illegible]

[illegible]

లు అర్థశాస్త్రభాగమునకు శాస్త్రజ్ఞుడు ప్రొఫెసరు [illegible] పాటువున్నాడనియు, అదేవిధమున రాజనీతిశాస్త్రజ్ఞుడు యుండవలెననియు తెలిపిరి. తక్కువవారు అధ్యక్షులై వదలుకొని [illegible] అసలు ఉద్యోగమునకు తప్పుడు [illegible] యుండగా ఈ భాగమును బోధకుల పరీక్షకులు [illegible] అధికారులు ఏమిచేయుదురో యని పరీక్షకు బోయిన విద్యార్థులు ఆందోళన పడుచున్నారు

హైదరాబాదు బజారుధరలు

౧౩౩౯ మార్చి ౧౧వ తేది

(హైద్రాబాదు బులెటినులోనుండి)

గోధుమలు (బన్సి)	పల్లాగి	౧౩-౦-౦
" (సగంబన్సి)	"	౧౫-౦-౦
బియ్యము (సోనగలు) కొత్తవి	"	౧౨—౧౩-౦-౦
" (") పాతవి	"	౧౫-౦-౦
" (శ్రీసాంబమసూరి) కొత్తవి	"	౧౪-౦-౦
" (") పాతవి	"	౧౭-౦-౦
" (రామసాగరాలు) కొత్తవి	"	౧౨-౦-౦
" (") పాతవి	"	౧౫-౦-౦
శనగలు	"	౬-౭-౦
కందిపప్పు	"	౧౦-౭-౦
పెసలు	"	౧౦-౦-౦
పెసరపప్పు	"	౧౪-౭-౦
మినుములు	"	౭-౭-౦
మినుపపప్పు	"	౧౪-౦-౦
ఉలవలు		౬-౦-౦
ఉలవపప్పు	"	౯-౭-౦
జొన్నలు (కొత్తవి)	"	౭-౦-౦
" (పాతవి)	"	౫-౭-౦
బెల్లము	"	౧౩-౭-౦
ఎఱ్ఱచక్కెర	"	౧౭-౦-౦
దేశపుచక్కెరగడలు	"	౧౫-౦-౦
పసుపు	"	౨౦-౦-౦
మిరపకాయలు	"	౨౩-౦-౦
కొత్తచింతపండు	"	౧౨-౦-౦
పాత	"	౧౫-౦-౦
తెల్లగడ్డలు	"	౨-౦-౦
ఎఱ్ఱగడ్డలు	"	౪-౦-౦
వేరుసెనగనూనె	౧-౫౦ సేర్లు	౬-౧౦-౦
నెయ్యి	మణుగు ౧కి (౪౦ సేర్లు)	౩౪-౦-౦

కలకత్తా కాంగ్రేసు మహాసభ

ఎక్కడి డెలిగేట్లు అక్కడనే అరెస్టు

నగరద్వారముల దగ్గఱ పోలీసుల కావలా

కలకత్తా కాంగ్రేసు మహాసభ యొక్క సమావేశము నిషేధించినదని హౌరా, సీల్దా స్టేషనులవద్ద పోలీసులు చాలా జెలకువతో కావలా కాయుచున్నారు అక్కడికివచ్చు ప్రతి బండినుండి దిగువారిని చక్కగా పరిశీలించు చున్నారు కలకత్తా నగరములో కాంగ్రేసు డెలిగేట్లను విడిది యివ్వ్వ రాదని అనుమానమునందు అన్నిహోటళ్లను సోదా చేసి నిషిద్ధములైన పత్రము లన్నిటిని వశము చేసికొనుచున్నారు

ఇదియిట్లుండ కలకత్తా పోలీసు కమీషనరు గారికి ప్రత్యేక అధికారములీయబడినవి ఆయన వచ్చే పార్క్యు బండ్లను ఆటంకింప వచ్చును ఏకట్టడమును గాని వశము చేసికొన వచ్చును టెలిఫోను సంబంధమును బంధుచేయవచ్చును ఎవరి [illegible] నను నిర్బంధిపవచ్చును

[illegible] మార్చి ౨౯ వ తేది నాటినుండి కలకత్తా హౌరా ఖుల్నా దినజపూరము ౨౪ పరగణాల జిల్లాలు బర్ద్వాను జిల్లాయందలి అస్సాన్సల భాగము మిడ్నపూరు జిల్లాకు చెందిన ఘ్నాడ్రం భాగము నదియా జిల్లాలోని రాణ ఘాటు భాగము పాబ్నాజిల్లాలోని సిరాజ్ గంజ భాగము ముర్షిదాబాదు జిల్లాలోని రాజ్యాకరిభాగము [illegible] [illegible] [illegible] సొంగాలు ప్రక్కు [illegible] [illegible] ట్టము యొక్క రెండవ మాణవ ఉపాధ్యాయుల యంద లి పాతనిబంధనలు అమలుకు వచ్చునట్లు బెంగాలు గవర్నరు గారు క్రొత్తగె జెట్టును జారీచేసినారు ఇందువల్ల ప్రెసిడెన్సీ జిల్లాల మేజిస్ట్రేటులును, కలకత్తా పోలీసు కమీషనరును సదరు చట్టము యిచ్చు అధికారములను చెలాయింపవచ్చును అంతే గాక ఆజేచట్టము యొక్క కే వ సెక్షను ననుసరించిచేయవలసిన అరెస్టులను జిల్లా మేజిస్ట్రేటులుగాని సబిన్స్పెక్టరుకు తక్కువకాని పోలీసు అధికారిగాని చేయవచ్చును

కాంగ్రేసు స్వాగత సంఘముయొక్క రెండవ అధ్యక్షుడు జనరలు కార్యదర్శి అరెస్టు చేయబడుట

కాంగ్రేసు స్వాగత సంఘమునకు డాక్టరు ప్రఫుల్ల ఘోషుగారికి పిమ్మట అధ్యక్షుడైన డాక్టరు నలినాక్ష సన్యాలుగారు తమ స్వంత గృహములో మార్చి ౨౪ వ తేదినాడు [illegible] గంటలకు అరెస్టు చేయబడిరి

కాంగ్రేసు స్వాగత సంఘముయొక్క జనరలు సెక్రటరీ యగు హరసుందర చక్రవర్తిగారు మార్చి ౨[illegible] వ తేది ఉద యము అరెస్టు చేయబడిరి వారియిల్లు సోదా చేయబడెను కొన్ని కాగితములు వశము చేసికొనబడెను

కాంగ్రేసు డెలిగేట్ల అరెస్టులు

మార్చి ౨౯ వ తేదినాడు హౌరా స్టేషనువద్ద బీహారు, సంయుక్త రాష్ట్రములనుండి వచ్చిన కాంగ్రెసు డెలిగేట్లు అని తలచబడిన ౫ మంది అరెస్టు చేయబడిరి

పూనావద్ద ౭ మంది కాంగ్రేసు డెలిగేట్లు అనెడి యను మానముతో అరెస్టు చేయబడిరి

కాంగ్రేసు సమావేశమునకు కలకత్తాకు పోవుచుండగా [illegible] [illegible] గురు అరెస్టు చేయబడిరి

[illegible] కాంగ్రేసు డిక్టేటరును పూర్వ కాంగ్రేసు డెలిగేటు [illegible] మంది అయినగురును కలకత్తా కాంగ్రేసునకు డెలిగేట్లు [illegible] [illegible] పూర్వ [illegible] [illegible] [illegible] అరెస్టు [illegible]

కాశీనుండి ౯ మంది కలకత్తా కాంగ్రేసునకు పోవు చుండగా బంధించివేసి అరెస్టుచేయబడిరి

మార్చి ౨౯ వ తేదినాడు కాశీనుండి వచ్చినవారు ౫ గురు హౌరా స్టేషనువద్ద అరెస్టు చేయబడిరి పర్తాబ్ ఘర్ నుండి వచ్చుచుండగా ౫ గురు బర్ద్వానులో అరెస్టు చేయబడి రి ఖుల్నానుండి వచ్చుచుండగా యిద్దరు సీల్దాలో అరెస్టుచే యబడిరి హౌరా పట్టణములో ౧౧ మంది డెలిగేట్లు అరెస్టు చేయబడిరి

కలకత్తా సోదాలు, అరెస్టులు

కలకత్తా కాంగ్రేసునకు పోవుటకై జాతీయ పతాకను అను పటములను పట్టుకొని జాతీయ సింహనాదములను జే యుచు అక్కోలో బయలుదేరిన ౫ మంది అరెస్టు చేయబడిరి

కలకత్తాలో కాంగ్రేసు శిబిరమని అనుమానించి మార్చి ౨౯ వ తేదినాడు సాయంత్రము పోలీసులు ఒకచోటు సోదాచేసిరి బెంగాలీ యువకుని ఒకని అరెస్టు చేసిరి ఇప్పుడు జరుగుచున్న కాంగ్రేసు సమావేశమునకు సంబంధించిన పత్రములు అనేకములు అచటనుండి [illegible]

అఖిలభారత చరఖా సంఘముయొక్క కార్యాలయము సోదా చేయబడెను ముగ్గురు అరెస్టు చేయబడిన తర్వాత కార్యాలయము మూయబడెను

డాక్టరు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కాంగ్రేసు, ప్రదర్శనము, పోలీసులు [illegible] [illegible] మందిని అరెస్టు చేసిరి

ముసల్మాను కాన్ఫరెన్సు అభ్యాప్తి

వెల్లకాగితముందలి లోపములు

ముసల్మాను కాన్ఫరెన్సుయొక్క యగ్జిక్యూటివు బోర్డు వెల్లకాగితమును విమర్శించెను ముసల్మాను కాన్ఫరెన్సు యొక్క కోరికలను అది తిర్సకరించెనియు అందువల్ల దేశమునకు చాలా ఆశాభంగము కలిగినదనియు, రాష్ట్రములకు అధిక విషయములలోను, పరిపాలనా విషయములలోను చట్ట నిర్మాణ విషయములలోను స్వాతంత్ర్య ముండుటకుగాను అనేక మార్పులు చేయవలసి యున్నదనియు గవర్నరు జనరలుయొక్కయు గవర్నరుయొక్కయు అధికారములను ఎక్కువగా ఖండించవలెననియు సర్కారు అధికారములలో ముసల్మానులకు సరియైనంత ప్రాతినిధ్య మీయవలెననియు సేనను ఒక నిర్ణీత కాలములో భారతీయముగా చేయవలెననియు బోర్డువారు తీర్మానించిరి మరియు వెల్లకాగితములో సంస్కరణములు చాలినంతగానుగా లేవనియు ఉన్నత పదవులు కాపాడబడెలో ఫ్లీల్ల అభ్యర్థులకు ఒక్కొక్కరికి ఒక్కొక్క స్థానము యుంచవలెనని యుండును అతీర్మానము తెలిపెను

స హ కా ర ము


వస్తువులను తయారుచేయువానికిని వాటి ననుభవించువానికిని సహకారము హెచ్చవలసిన యవసరము ఎక్కువగా యున్నది. ముఖ్యముగా ఖర్చులను ధరలను వీలైనంత తక్కువచేయవలసిన యీ కష్టకాలమందు అట్టిది మరింత యవసరము.

ఈసమస్యను ఆలోచించి యడ్సువస్త్రములను తయారుచేయువారు ఇప్పుడు ఒకపద్ధతి నేర్పరచినారు దీనివలన వారు ఇండియాలో వివిధ స్థలములలో తమ సొంత చిల్లర దుకాణములను స్థాపించి కొనువారితో మునుపటికన్న ఎక్కువ దగ్గఱసంబంధమును కల్పించుకొనుచున్నారు.

దీని ఫలితమేమి? ఇప్పుడు హైదరాబాదులో ఎంత నాణెమైనగుడ్డలు కావలసిన అంత దానాణెమైనవి దొరుకును అవి నేరుగా యంత్రశాలలనుండియే వచ్చును. నీకోరికకును, నీ అవసరములకును అవి చక్కగా సరిపోవును. వాటిధరలు, అవి మధ్యవ్యాపారముచేయువారి వలన పొందబడినప్పటికంటె, ఎంతో తక్కువగా యున్నవి

ఇక్కడ కొన్ని సాటిలేని విలువగల వస్తువులను దెల్పుచున్నాము.

(ధరలు హాలీ సిక్కాలో)




కోరగుడ్డలు

స్త్రీ న్నికరములు పలువిధము [illegible] మా జీలు చాలకాలము పని చేయును. చక్కగా సరిపోవును, పోయి గానుండును. [illegible] ఆడేరకపు బట్టలు గజము ౧ కి ౧౧ లు. పైన అమ్ముచున్నారు. [illegible] ౧౦ అణాలకే యిచ్చుచున్నాము.

షర్టు గుడ్డలు

క్రొత్తరకములలో అందమైన [illegible] నీ కోరునట్టి [illegible] అటువంటివి దొరకును. [illegible] నుండి. ఇటువంటివి మరెక్కడ దొరకదు.




యడ్సు వస్త్రముల అంగడి శెలవు దినము తప్ప ప్రతిరోజును తెరచి యుండును.



తువాలలు

రమ్యమైన రంగులు టర్కిషు టవలింగ్. గ౧కి రూ ౧-౬-౬ ముసలుకొనిగలవు తెనిల్లి అంచులుగల తువాలు ౧కి ౨-౧-౬ తెల్లవాక బ్లాక్ టవలు డజనుకి ౧కి ౫-౧-౬



EDSU Fabrics

యడ్సు వస్త్రములు అల్లాఉద్దీన్సు బిల్డింగ్, పత్తరుగట్టి, హైదరాబాద్

ఆయాచోట్లదగ్గఱ స్టాకులుంచుకొనువారు

౧. [illegible] అండ్ సన్స్, ఇంపీరియల్ పోస్టుఆఫీసుకు ఎదురుగా, హైదరాబాదు

౨. యఫ్. డి. ఖాన్. అండ్ కో. ఇంపీరియల్ పోస్టుఆఫీసుకు ప్రక్కన, హైదరాబాదు.

౩. జే. యం. కరీం అండ్ కో. జేమ్సు వీధి, సికింద్రాబాదు.

౫ ఏప్రిలు ౧౯౩౩ నాడు రెసిడెన్సి బజారు మొగలాయి ప్రభుత్వము వారికప్పగింత

(ఒకరు)

హైదరాబాదు నగరము లోని యొక భాగము రెసిడెన్సి బజారు అను పేర పరగుచుండిన సంగతి [illegible] తెలిసినదే. ఈ బజారు చాల విశాలమైనది. దీనిలో సుమారు లక్ష [illegible] నివసించుచున్నారు. దీని ప్రత్యేక లక్షణ [illegible] ఇచ్చటి పరిపాలనా విధానమంతయు బ్రిటిషు ఇండియా [illegible]. [illegible] న్యాయస్థానములు ఇంగ్లీషువి. వ్యవహారిక భాష ఇంగ్లీషు. [illegible] బ్రిటిషు ఇండియావి. మునిసిపాలిటీ ప్రత్యేకము. నేమేమి? దాదాపు [illegible] విషయములను ఈబజారు పరిపాలనము బ్రిటిషు ఇండియా [illegible] యుండినది.

సుమారు సంవత్సరము నుండి దీనిని మొగలాయివారికి అప్పగించు విషయమున ఈ రెండు ప్రభుత్వములవారికి [illegible] జరుగుచున్నవని [illegible] తెలియుచున్నది. కనుకనే [illegible] ఏప్రిలునాడు [illegible] బ్రిటిషు అధికారులు [illegible] మొగలాయి ప్రభుత్వము [illegible].

[illegible] ప్రభుత్వములవారికిని ఒక [illegible] జరిగినదట. దానిపై బ్రిటిషు [illegible] ఏజంటు బహద్దరు యున్. [illegible]

[illegible] ఓ. బి. ఇ గారును దస్కతులు చేసినారట. మొగలాయి ప్రభుత్వము పక్షమున పొలిటికలు, హోం డిపార్టుమెంటు, పైనాన్సు డిపార్టుమెంటు కార్యదర్శులు దస్కతులు చేసినారట. కనుక ఈ అప్పగింత చాల ముఖ్యమైనది. బ్రిటిషు ప్రభుత్వమువారి వశమునుండి దేశీయ ప్రభుత్వమునకు మరల [illegible] భూమి వచ్చుట యొక చరిత్రాంశ మనుటకు సందియము లేదు.

ఈ కరారునామాలో చాల సంగతులు ప్రజలకు ముఖ్యమైనవి కలవని తెలియుచున్నది. ముందుగానే [illegible] ఈ అప్పగింతలనాడో తరువాత నో కరిదినములలో, ఒక సమయమున ప్రకటనము చేయుదురట. దానిలో వివరములన్నియు నుండునని వినుచున్నాము.

మాకు తెలిసినంతవరకు, రెసిడెన్సి బజారులో నుండు వారికి ఇప్పుడే యేస్వాతంత్ర్యములు, పౌరస్వాతంత్ర్య (Civil) మత (Religion) విద్యా విషయిక (Education) ములు కలవో అవియన్నియు కాపాడబడి యుండునట్లు కరారున్నదట. అనగా [illegible] యొక్క ప్రయోగము గాని, [illegible] నిర్బంధములుగాని, మత [illegible] విషయములలో ప్రభుత్వము [illegible] కొన్ని సంవత్సరములనుండి [illegible] జరుపుచున్న నియమములు [illegible], రెసిడెన్సి బజారుల వారికి బాధింపవు. మునిసిపాలిటి విషయములలో మొగలాయి ప్రభుత్వమువారి శాసన [illegible] చిత్తుశాసనము అంగీకరింపబడినంతవరకు ఎప్పటివలె రెసిడెన్సిబజారు మునిసిపాలిటి నిలిచియేయుండును. రెసిడెన్సి బజారులలోని వారి [illegible] వ్యవహారములు [illegible] యున్నట్టి కరారున్నదట. రెసిడెన్సి బజారులో కొన్ని చిన్న వ్యవహారముల (Small causes) కోర్టు మొగలాయి ప్రభుత్వము వారి [illegible] యుండునట. ఇట్టి ప్రత్యేక [illegible]

లు రెసిడెన్సిబజారు వారలకు [illegible] కలిగినవనగా, ఈ బజారులోని వారు [illegible] ఈబజారును మొగలాయివారికి ఇచ్చినచో [illegible] కలుగునని మనవి చేసికొనిరట. రెసిడెన్సి బజారులలో నివసించువారికి మొగలాయిలోని వారికంటె కొంత ఎక్కువ స్వాతంత్ర్యము ఉన్నదని కొందరి తలంపు. అందువలననేమో, [illegible] ప్రభుత్వమువారు ఎంతో ఓపికతో ఇట్టి కరారులు [illegible] చేసినదని నమ్మెదరు. ఇందలి యథార్థము [illegible].

[illegible] అనుభవమునుబట్టి—అనగా గడచిన [illegible] సంవత్సరముల అనుభవమునుబట్టి మేము చెప్పగలిగిన దేమనగా, రెసిడెన్సిబజారు ఏకారణము వలననైన [illegible], నగరములోని విద్యాధికులందరు ప్రవేశమైనది. విద్యాసంస్థలును మత సంస్థలును ఇచటనే విశేషముగా వృద్ధిపొందినవి. ఆర్యసమాజము, బ్రహ్మసమాజము, దివ్యజ్ఞాన సమాజము యూంగ్ మెన్సు ఇంప్రూవ్మెంటు సొసైటి, శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషానిలయము, రెడ్డివిద్యార్థుల వసతిగృహము, అనాథ విద్యార్థి గృహము, గుజరాతీ [illegible] ఆదిహిందూ [illegible] నివాసము [illegible] మందిరము మున్నగునవి ఈ బజారులోనే కలవు. [illegible] సంఘమువారు [illegible] వేల రూపాయలతో [illegible] గొని మందిరము కట్టించ సంకల్పించినదీబజారునందే. మాధ్యమిక విద్యార్థుల [illegible] కొటీశ్వరులగు [illegible] రాలు [illegible] నిర్మింపసంకల్పించిరి. చివరకు స్త్రీల క్రికెట్ మ్యాచు క్లబ్బుకూడ ఈబజారునందే కలదు. మొగలాయి ప్రాంతములలోని కొందరు ధనాధిపులు ఈ రెసిడెన్సి ప్రాంతములో [illegible] కట్టించుకొనిన [illegible] విశ్వాసము [illegible] కలిగి ఇట్టి భేదములతో [illegible]. [illegible] యీ [illegible] పాలనము [illegible]. ప్రభుత్వము [illegible] శ్రద్ధవహించి రెసిడెన్సి బజారులలోని వారు రెసిడెన్సి [illegible] మరచిపోవునట్లు [illegible] ప్రభుత్వము [illegible] గాక!

Printed [illegible]shed by G. Ramakrishn[illegible] at the Golkonda power Press, Hyderabad Editor K. Balakrishna [illegible]